| TITLE OF THE PROGRAMME | PERIOD FROM | PARTICIPANTS |
|---|---|---|
| Disa awareness | 30-07-2021 | 110 |
| Savthribhai Pule Jayanthi | 03.01.2022 | 42 |
| National girl child day | 24-01-2022 | 156 |
| International women's day | 08-03-2022 | 192 |

**DISA – 30.07.2021**







A.M.A.L
WOMEN EMPOWERMENT CELL




# దిశ యాప్‌పై విద్యార్థినులకు అవగాహన

**తుమ్మపాల:** ఏఎంఏఎల్ కళాశాలలో దిశ చట్టంపై విద్యార్థినులకు శుక్రవారం అవగాహన కల్పించారు. అత్యాచారాలు, లైంగిక వేధింపులపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాములమ్మ సూచించారు. అనంతరం ఎస్ఐను కళాశాల యాజమాన్యం సత్కరించింది. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిబాబు, కళాశాల ప్రతినిధులు డాక్టర్ పీవీ సుధాకర్, జె.సామ్రాజ్యం, పి.అనూరాధ పాల్గొన్నారు.

# దిశా యాప్‌తో మహిళలకు భద్రత

**కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన దిశా యాప్‌పై ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని అనకాపల్లి పట్టణ మహిళా పోలీస్ స్టేషన్ (దిశా) ఎస్సై పి. రాములమ్మ కోరారు. అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో మహిళా సాధికారికత, ఎన్ఎస్ఎస్ సంయుక్త నిర్వహణలో శుక్రవారం దిశా యాప్, మహిళల చట్టాలు, వేధింపులకు గురికాకుండా బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో ఎస్సై ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం లభించే అవకాశంతో పాటు సమీపంలోని ఆసుపత్రులు, మందులు దుకాణాలు, ఏటీఎం కేంద్రాల వివరాలు యాప్‌లో ఉన్నాయన్నారు. అనంతరం అధ్యాపకులంతా ఎస్సైను సత్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు, వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిబాబు, సమన్వయకర్త పి.వి.సుధాకర్, పర్యవేక్షకురాలు అనూరాధ, మహిళా సాధికారికత సమన్వయకర్త జె.సామ్రాజ్యం పాల్గొన్నారు.



ఎస్సైను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు

## మహిళల రక్షణే ధ్యేయం



ఎస్ఐ రాములమ్మను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

**తుమ్మపాల:** మహిళల రక్షణే ధ్యేయంగా పని చేస్తామని దిశ స్టేషన్ ఎస్ఐ పి.రాములమ్మ పేర్కొన్నారు. అనకాపల్లి మండలం కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. అంతకుముందు కళాశాల యాజమాన్యంపై ఎస్ఐ రాములమ్మను సత్కరించింది. కార్యక్రమంలో దిశ డీఎస్పీ మళ్ల మహేష్, సీఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

SAVITHRIBHAI PULE JAYANTHI – 03.01.2022









సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ సత్యవతి

# సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి: ఎంపీ

**అనకాపల్లి టౌన్/కొత్తూరు/కశింకోట, జనవరి 3:** ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి అన్నారు. తన కార్యాలయంలో సోమవారం జయంతి వేడుకలు నిర్వహించి నివాళులు అర్పించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ మహాత్ములు సమాజానికి, దేశానికి సంస్కృతిక వారసత్వ సంపదగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి రమణబాబు, జిల్లా అధ్యక్షుడు పైడి రాజు, సోమునాయుడు, సిహెచ్. కొర్లయ్య, కొల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. నెహ్రూచౌక్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద దూలం బూసి రాజు ఆధ్వర్యంలో పూలేకు పలువురు నివాళులర్పించారు. ఏఎంఏఎల్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఎస్ఎస్ యూనిట్-2, మహిళా సాధికారత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతి రావ్ పూలే భార్య అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 పీవో డాక్టర్ ఎం.హరిబాబు, మహిళా సాధికారత కన్వీనర్ జె.సామ్రాజ్యమ్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఆస్క్ ఇంజనీరింగ్ కళాశాలలో పూలే జయంతి ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వసంత రాజేంద్ర ప్రసాద్ పాల్గొని ఆమె దేశానికి చేసిన సేవలను, కృషిని వివరించారు.

కశింకోటలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పూలే చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డీడీ వరలక్ష్మి, సీపీఎం నాయకుడు దాకారపు శ్రీనివాసరావు, హెచ్ఎం టీవీకర్ ప్రద్మాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

NATIONAL GIRL CHILD DAY – 24.01.2022









# ఏఎంఏఎల్ కళాశాలలో బాలికల దినోత్సవం

**అనకావల్లి, న్యూస్‌లీడర్, జనవరి 24:** స్థానిక ఏఎమ్ఏఎల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విభాగం ఆధ్వర్యంలో 14వ జాతీయ బాలికల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జయబాబు మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులతో అన్నింటా రాణించాలని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎదురొడ్డి అనుకున్న లక్ష్యం, విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. నాటి బ్రిటీషర్లను ఎదిరించిన ఝాన్సీ లక్ష్మీబాయి, రాజకీయపరంగా ఎదిగి దేశ ప్రధానిగా నిలిచిన ఇందిరాగాంధీ, అంతరిక్ష ప్రయాణం చేసిన కల్పనా చావ్లా, కవయిత్రి మొల్ల, ఇలా పలువురు మహిళలను




స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిబాబు, ఉమెన్ ఎంపవర్మెంట్ ఇన్‌ఛార్జి సామ్రాజ్యం పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



**బాలికకు బహుమతి అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్‌కుమార్**

**అనకాపల్లి రూరల్(మునగపాక):** బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం దిలీప్‌కుమార్ మాట్లాడారు.సర్పంచ్ తట్టా పెంటయ్యానాయుడు,ఉప సర్పంచ్ లక్ష్మి, అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్ పీడీ గాంధీ, ఆర్టీసీ సత్యనారాయణ, పీఎంసీ చైర్మన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జయబాబు**

తుమ్మపాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ తట్టా పెంటయ్యానాయుడు అన్నారు. సోమవారం గ్రామంలోని పూడిక తొలగింపు పనులను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు.

**అనకాపల్లిటౌన్:** పట్టణం, మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయబాబు మాట్లాడుతూ ఝాన్సీలక్ష్మీబాయిని ప్రతి విద్యార్థిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.హరిబాబు, అధ్యాపకులు అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

INTERNATIONAL WOMENS DAY 08.03.2022









A.M.A.L COLLEGE, ANAKAPALLE